---

# ఈదిగాక సౌభాగ్య మిదిగాక తపము మఱి

ప: ఈదిగాక సౌభాగ్య మిదిగాక తపము మఱి యిదిగాక వైభవం బిక నొకటి కలదా

చ: ఆతివ జన్మము సఫలమై పరమయోగివలె నితర మొహాపేక్షలిన్నియును

విడిచె సతి కోరికలు మహాశాంతమై యిదె చూద సతత విజ్ఞాన వాసనవోలె నుండె

చ: తరుణి హృదయము కృతార్థత బొంది విభుమీది పరవశానంద సంపదకు నిరవాయ

సరసిజానన మనొజయమంది యింతలొ సరిలేక మనసు నిశ్చలభావమాయ

చ: శ్రీ వేంకటేస్వరుని జింతించి పరతత్త్వ- భావంబు నిజముగా బట్టె జెలియాత్మ

దేవొత్తముని కృపాధీనురాలై యిపుడు లావణ్యవతికి నుల్లంబు దిరమాయ

www.telugulyrics.org



Contributed By: Somayajulu Sistla